## లింగంపల్లిలో యువకుడి ఆత్మహత్య



సాయికిరణ్ (ఫైల్)

చిల్పూరు, డిసెంబర్ 2 : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మోతె సాయికిరణ్ (20) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మోతె సాయికిరణ్ ఓ అమ్మాయితో ప్రేమ వివాహం చేసుకోవాలని భావించాడు. ఈ నేపథ్యంలో ప్రేమ ఫలించకపోవడంతో మనస్తాపంతో శని వారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు.

# నేడే కౌంటింగ్..

- ఉదయం 8 నుంచి ఓట్ల లెక్కింపు
- తొలుత పోస్టల్ బ్యాలెట్లు ..
- 8.30 గంటలకు ఈవీఎంలలోని ఓట్లు
- పెంబర్తి వీబీఐటీలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల ఈవీఎంలు
- ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్లు

జనగామ, డిసెంబర్ 02 (నమస్తే తెలంగాణ) : శాసన సభ ఎన్నికల కౌంటింగ్ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు మొదలు కానుంది. ఇందుకోసం వరంగల్–హైదరాబాద్ హైవేపై పెంబర్తి పాత వీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో ఏర్పాట్లు చేశారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో జనగామ అసెంబ్లీ, ఫస్ట్ ఫ్లోర్‌లో ఒకవైపు స్టేషన్‌ఘన్‌పూర్, మరోవైపు పాలకుర్తి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఒక హాల్‌లో ఒకేసారి 14 టేబుళ్లపై 14 పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. ఒక్కో కౌంటింగ్ టేబుల్‌కు కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్ ఉంటారు. ఇక టేబుళ్లకు మరోవైపు ఒక్కో అభ్యర్థి టేబుల్‌కు ఒకరి చొప్పున ఒక్కో కౌంటింగ్ ఏజెంటు ఉండనున్నారు. టేబుళ్ల వద్ద కౌంటింగ్ సిబ్బందితో పాటు ఆయా సెగ్మెంట్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థి ఏజెంట్లు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద అభ్యర్థి లేదా ఆయన తరుపున కౌంటింగ్ ఏజెంట్ కూర్చునేందుకు అవకాశం కల్పించారు. జిల్లాలో జరిగే కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని పర్యవేక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఒక్కో నియోజకవర్గానికి ఒక పరిశీలకుడిని నియమించింది. జనగామ నియోజకవర్గానికి రమణి సరస్వతి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి రీతూ సాతీయా, పాలకుర్తి నియోజకవర్గానికి రవీష్ గుప్తా కేంద్ర ఎన్నికల పరిశీలకులుగా వచ్చారు.




పెంబర్తిలోని ఈవీఎంల స్ట్రాంగ్ వద్ద సీఆర్‌పీఎఫ్ జవాను నిఘా

| నియోజకవర్గం | మొత్తం ఓట్లు | పోలైన ఓట్లు | పురుషులు | స్త్రీలు | ఇతరులు | శాతం |
|---|---|---|---|---|---|---|
| జనగామ | 2,37,108 | 2,03,205 | 1,01,540 | 1,01,656 | 9 | 85.70 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 2,49,155 | 2,15,260 | 1,08,538 | 1,06,721 | 1 | 86.40 |
| పాలకుర్తి | 2,51,490 | 2,18,484 | 1,09,143 | 1,09,335 | 6 | 86.88 |

### ఓట్ల లెక్కింపు ఇలా..

ఆదివారం ఉదయం 8గంటలకు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్స్ ఓపెన్ చేస్తారు. రౌండ్ల వారీగా ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లలోకి తీసుకొస్తారు. అదే సమయంలో ఆర్వో టేబుల్ వద్ద పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ప్రారంభిస్తారు. వీటి లెక్కింపు అనంతరం ఈవీఎంల ఓట్ల లెక్కింపును మొదలు పెడుతారు. ఒక్కో హాల్‌లో ఒక నియోజకవర్గానికి సంబంధించిన మొత్తం 14 టేబుళ్లపై 14 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన 14 ఈవీఎంలను ఓపెన్ చేస్తారు. అంటే ఒక్కో రౌండ్‌లో 14 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు పూర్తి కానుంది. ఇలా ఆయా నియోజకవర్గాల వారీగా ఉన్న పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్ల సంఖ్య ఉంటుంది. జనగామ అసెంబ్లీ పరిధిలో 277 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొత్తం 20 రౌండ్లలో ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. పాలకుర్తి సెగ్మెంట్‌లో 294 పోలింగ్ కేంద్రాలుండగా 21 రౌండ్లు, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నందున 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తవుతుంది. ఆయా నియోజకవర్గాల్లోని ఒకటో నంబర్ పోలింగ్ కేంద్రం నుంచి చివరి పోలింగ్ కేంద్రం వరకు వరుస క్రమంలో ఈ లెక్కింపు కొనసాగనుంది. అన్నీ పూర్తయ్యాక చివరలో డ్రా పద్ధతిలో ఐదు పీఎస్‌లకు సంబంధించిన వీవీ ప్యాట్ స్లిప్పులను లెక్కించాకే తుది ఫలితం వెల్లడిస్తారు.

| నియోజకవర్గం | అభ్యర్థులు | పోలింగ్ కేంద్రాలు |
|---|---|---|
| జనగామ | 19 మంది | 277 |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 19 మంది | 290 |
| పాలకుర్తి | 15 మంది | 294 |

### గంటలోనే తొలి ఫలితం..

తక్కువ మంది అభ్యర్థులు బరిలో ఉన్న చోట లెక్కింపు తర్వగా పూర్తి కానున్నది. కౌంటింగ్ ప్రారంభంలో తొలి అర్ధగంట కొంత ఆలస్యమైనా గంటకు సగటున మూడు రౌండ్ల ఫలితాలు వెల్లడి కావొచ్చని అంచనా. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు లెక్కింపు ప్రారంభిస్తారు. అవి పూర్తయినా కాకున్నా ఉదయం 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైన అర గంటలో అంటే 9 గంటలకు తొలి రౌండ్ ఫలితం అందనుంది. ఉదయం 11 గంటల వరకే ఫలితాల ట్రెండ్ వెల్లడి కానుంది. లెక్కింపు పూర్తి కావాలంటే మాత్రం మధ్యాహ్నం 2 గంటల వరకు ఆగాల్సిందే. జనగామ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల బరిలో 19 మంది, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 19 మంది, పాలకుర్తి అసెంబ్లీ నియోకవర్గ బరిలో 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

### మూడంచెల భద్రత ..

కౌంటింగ్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద మూడంచెల భద్రతలో భాగంగా మొదటి అంచెలో కేంద్ర బలగాలు, రెండో అంచెలో సాయుధ బలగాలు, మూడో అంచెలో సివిల్ పోలీసుల భద్రత కల్పించారు. జనగామ మండలం పెంబర్తి వీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. కౌంటింగ్ ప్రక్రియకు జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రతి నియోజకవర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేశారు. పర్యవేక్షణకు 18 టీములను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూక్ష్మ పరిశీలకుడిని ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్‌ను నియమించారు. అదనంగా 20 శాతం సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించేందుకు టీమ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఏఆర్వోలు ఈ లెక్కంపు ప్రక్రియను చేపట్టనున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు ఒక ప్రత్యేక మార్గాన్ని , అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం మరో ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌లు సహా లెక్కింపు టేబుళ్లు, ఈవీఎంల తరలింపు, లెక్కింపు కేంద్రం లోపల, బయట జరిగే మొత్తం ప్రక్రియను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. ఆయా కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, జనగామ కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాం పరిశీలించి కౌంటింగ్ ఏర్పాట్లపై సూచనలు చేశారు.



పెంబర్తిలో పోలీసులకు సూచనలు చేస్తున్న డీసీపీ సీతారాం



ఓట్ల లెక్కింపు కేంద్రం పోలీసు అధికారులు

# ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద బందోబస్తు

- కవ్వింపు చర్యలకు పాల్పడితే చర్యలు
- ఊరేగింపులు, డీజే ర్యాలీలు నిషేధం
- జనగామ డీసీపీ సీతారాం వెల్లడి

జనగామరూరల్, డిసెంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల ఎన్నిల నేపథ్యంలో నేడు పెంబర్తిలోని ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని జనగామ డీసీపీ సీతారాం వెల్లడించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల వారీగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతతోపాటు సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లకు అనుమతులు లేవన్నారు. కేవలం పెన్ను , పేపర్ మాత్రమే లోపలకు అనుమతిస్తామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నలుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడి ఉంటే చర్యలు తప్పవన్నారు. డీజేలు, ర్యాలీలు నిషేధమన్నారు. కౌంటింగ్ సందర్భంగా రోడ్లపై ర్యాలీలు, పటాకులు కాల్చడం, ఊరేగింపులు నిషేధించామని సీతారాం వివరించారు. జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్ పాటిస్తాయన్నారు. ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు, కవ్వింపు చర్యలకు పాల్పడిన సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఫలితాల అనంతరం ఎన్నికల కమిషన్ అనుమతితో మాత్రమే విజయోత్సవ సంబురాలు, ర్యాలీలు నిర్వహించుకోవాలన్నారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

### పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి

ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద బందోబస్తులో ఉండే పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని జనగామ డీసీపీ సీతారాం అన్నారు. కేంద్ర బలగాలు సీఆర్పీఫ్, పోలీసు బలగాలతో కౌంటింగ్ కేంద్రంలో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా జాగ్రత్తగా ఉండి కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. బయట ఎవరైనా అల్లర్లు, అలజడులు సృష్టిస్తే వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు, ఎజెంట్లు, అధికారులకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన పాస్‌లు ఉంటేనే లోపలకు అనుమతించాలని సూచించారు. ఆయన వెంట జనగామ ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**మెడనొప్పి వేధిస్తుందా..**

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315042

**CHANGE OF NAME**

★I, **KASETTY SUJATHA** (Old Name), R/o. H.No. 11-23-2271/2, Srinivasa Colony, Deshaipet Road, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., hereby I Declare that, I have Changed My Name to **KASETTI SUJATHA** (New Name).
NTW-00

**CHANGE OF NAME**

★I, **KASHETTY SANJEEV** (Old Name), R/o. H.No. 11-23-2271/2, Srinivasa Colony, Deshaipet Road, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., hereby I Declare that, I have Changed My Name to **KASETTI SANJEEV** (New Name).
NTW-00

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**BUSINESS OFFER**

★1 లక్ష నుండి 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టగల రిటైర్డ్ ఎంప్లాయిస్/ ఫైనాన్సర్స్ సంప్రదించండి. వీక్లీ 14 వేలు ఆదాయం/ శ్రీ విజయలక్ష్మి వెజ్, నాన్–వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్, జనగాం. సెల్: 8143909459.
NTW-00

**వ్యవసాయ భూమి అమ్మబడును**

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల–హుజూరాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల** ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లుకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353

★**అక్షయ హోంకేర్‌లో పని చేయుటకు (స్త్రీ/పు)** కావలెను. వంట, ఇంటిపని, బేబీకేర్, పేషెంట్ కేర్ 24 గం॥. ఉచిత వసతి, భోజనం. జీ॥ 15–20 వేలు. 9063088701, 8341149909.
NT-313123

★**హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి** చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం॥. హేమ హోంకేర్: 7330746999.
NT-320941

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565